పైగామ్ ఎ హిదాయత్

సంపుటి: 5 సంచిక: 2 ఫిబ్రవరి 2018 వెల: 20/-

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

మీ సలహాలు, సందేహాలు, మరియు
ఫిర్యాదుల కొరకు సంప్రదించగలరు

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony, Saidabad,
Hyderabad - 500059.
Phone: 9030557865
www.paighamehidayath.tk

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH
IFSC Code: ANDB0000352

విషయ సూచిక :

షహారిస్తే మజామీన్:

ఖుర్ఆన్ సందేశం:

సూర ఎ నస్ర్ 5

హదీస్ సందేశం:

ప్రేమానురాగాలు 7

ఆదర్శమూర్తి (స):

యస్రబ్ ఇక "మదీనా"గా 10

నియమ నిబంధనలు

ఈ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయరాదు 14

ప్రత్యేక వ్యాసాలు

ఓ విశ్వాసులారా జాగ్రత్త !!! 17

ట్రిపుల్ తలాఖ్ 22

సందేహాలు సమాధానాలు

ఉమ్రా యొక్క ఘనత 24

దర్సే ఖుర్ఆన్:

సూర ఎ నస్ర్ 26

దర్సే హదీస్:

ఉన్స్ ఒ ముహబ్బత్ 28

దర్సే సీరత్:

యస్రబ్ సే తైబా 32

మస్లే మసాయిల్

ఇన్ ముఖామాత్ పర్ ఇస్తుంజా నా కరేఁ 35

ఖుసూసీ మజామీన్

ముసల్మానో హోషియార్ !!! 37

ట్రిపుల్ తలాఖ్ 42

సవాలో జవాబ్ 44

అలామాతే ఖయామత్ 46

పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

اِذَا جَآءَ نَصۡرُ اللّٰہِ وَالۡفَتۡحُ ۙ﴿۱﴾

ఇజా జాఅ నస్రుల్లాహి వల్ ఫత్హు

1. (ఓ ముహమ్మద్ !) ఎప్పుడైతే అల్లాహ్ సహాయం వస్తుందో మరియు విజయం లభిస్తుందో !

ఇక్కడ ఎప్పుడైతే విజయం లభిస్తుందో ! అంటే మక్కా నగరాన్ని ఎప్పుడైతే జయిస్తారో. ఎక్కువ శాతం విద్వాంసుల అభిప్రాయం ప్రకారం ఈ సూరా మక్కా నగరాన్ని జయించక ముందు అవతరించింది. ఇందులో మక్కా నగరము జయించబడి విశ్వాసుల ఆధీనములోకి వచ్చేస్తుందని, ఆ తరువాత అరబువారందరూ తండోపతండాలుగా ఇస్లాం ధర్మములోకి వస్తారని శుభవార్త ఇవ్వడం జరిగింది. వాస్తవంగా అలాగే జరిగిది. అలాగే ఈ సూరాలో ఇస్లాం ధర్మము వ్యాపించడం వల్ల దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి కర్తవ్యము కూడా నెరవేరిపోతుంది కాబట్టి వారు తమ తిరుగు ప్రయాణానికి సన్నాహాలు చేసుకోవాలని, ఎక్కువగా దేవుడ్ని స్మరిస్తూ, ఆయన పవిత్రతను కొనియాడుతూ, ఆయన క్షమాభిక్షను అర్థిస్తూ ఉండాలని ఆదేశించడం జరిగింది. ఈ సూరా అవతరించినప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సహచరులందరూ మక్కా జయించబడుతుందని సంతోషించారు. కాని ప్రవక్త గారి బాబాయి హజ్రత్ అబ్బాస్ రజియల్లాహు అన్హు గారు విలపించడం ఆరంభించారు. వారిని విలపించుటకు కారణమేమిటని ప్రశ్నించగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి నిర్యాణానికి సమయం ఆసన్నమైందని, త్వరలో వారు ఈ లోకాన్ని వీడనున్నట్లు ఇందులో సంకేతాలు ఉన్నాయని అన్నారు.

وَرَاَیۡتَ النَّاسَ یَدۡخُلُوۡنَ فِیۡ دِیۡنِ اللّٰہِ اَفۡوَاجًا ۙ﴿۲﴾

వరఅయ్తన్నాస యద్ఖులూన ఫీదీనిల్లాహి అఫ్వాజా

2. మరియు నీవు ప్రజలను గుంపులు గుంపులుగా అల్లాహ్ ధర్మం (ఇస్లాం)లో ప్రవేశించడం చూస్తావో !

فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَاسْتَغْفِرْهُ ۚ إِنَّهُ كَانَ تَوَّابًا ۝٣

ఫసబ్బిహ్ బిహంది రబ్బిక వస్తగ్ఫిర్ ఇన్నహూ కాన తవ్వాబా

3. అప్పుడు నీ ప్రభువు స్తోత్రంతోపాటు ఆయన పవిత్రతను కొనియాడు మరియు ఆయన క్షమాభిక్షను అర్థించు. నిశ్చయంగా, ఆయనే పశ్చాత్తాపాన్ని అంగీకరించేవాడు.

అందరి ప్రవక్తల లాగే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కూడా పరిశుద్ధులు, కలలో కూడా పాపము చేసి ఎరుగని వారు. ఒక వేళ వారితో ఎక్కడైనా ఏదైనా పొరపాటు జరిగి ఉంటే అల్లాహ్ దాన్ని కూడా క్షమించివేసినట్లు సూరే ఫతహ్ (48:2) లో తెలియజేశారు. ఆ తరువాత కూడా వారిని క్షమాభిక్షను అర్థించమని ఆదేశించడం ఇది వాస్తవంగా వారి ఉమ్మత్‌కు ఓ పెద్ద గుణపాఠం. ప్రవక్త గారనే దేవుడ్ని స్తుతించమని, వారి శరణు వేడుకోమని, క్షమాభిక్షను అర్థించమని ఆదేశిస్తున్నారంటే వారి సంతతికి చెందిన వారు ఇంకెంతగా "ఇస్తెగ్ఫార్" చేయాలో దీని ద్వారా అర్థమవుతోంది.

అల్లాహ్ కు ఇష్టమైన నాలుగు కలిమాలు (వచనాలు)

హజ్రత్ సమురహ్ ఇబ్నె జున్‌దబ్ రజియల్లాహు అన్‌హు వారి ఉల్లేఖనం ప్రకారం అంతిమ దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా తెలిపారు:
అల్లాహ్ కు ఇష్టమైన వచనాల నాలుగు. 1. సుబ్‌హానల్లాహ్, 2. అల్‌హందులిల్లాహ్, 3. వలాఇలాహ ఇల్లల్లాహ్, 4. వల్లాహు అక్బర్. మీరు దేని నుండి (జికర్ చేయడం) ఆరంభించినా పర్వాలేదు.

(ముస్లిం: 2137; ముస్నదే అహ్మద్: 20107)

అడుగడుగున ఒక సంవత్సరపు నఫిల్ ఉపవాసాలు, నమాజుల పుణ్యం

హజ్రత్ ఔస్ ఇబ్నె ఔస్ రజియల్లాహు అన్‌హు కథనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా సెలవిచ్చారు: "ఏ వ్యక్తి అయితే జుమా రోజు శుభ్రంగా గుసుల్ చేసి, త్వరగా మసీదుకు బయలుదేరి, కాలి నడకన మసీదుకు వెళ్ళి, ఇమామ్‌కు దగ్గరగా కూర్చొని, మౌనంగా ఉండి, ఖుత్బా ను శ్రద్ధగా వింటూ, అనవసరపు పనులకు దూరంగా ఉంటాడో అతడికి అడుగడుగునా ఒక సంవత్సరపు నఫిల్ నమాజులు, ఉపవాసాల పుణ్యము లభిస్తుంది.

(నసాయీ:1384; అబూదావూద్: 345; ఇబ్నె మాజహ్: 1087; తిర్మిజీ: 496)

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ప్రేమానురాగాలను, విశ్వాసంలోని ఓ ప్రత్యేక సుగుణంగా అభివర్ణించారు. స్వయంగా దైవ ప్రవక్త మహనీయులు ప్రేమానురాగాలకు ప్రతిరూపము. ఆయన గారి ప్రతీ ఆచరణ విశ్వాస సుగుణంతో పరిపూర్ణమై ఉండేది.

హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ విధంగా సెలవిచ్చారు:

"మోమిన్ (విశ్వాసి) ప్రేమానురాగాలకు ప్రతిరూపము. ఏ మనిషి అయితే ఇతరులను ప్రేమించడో, ఇతరులు కూడా అతణ్ని ప్రేమించరో అలాంటి మనిషిలోఁ ఎటువంటి శుభము లేదు".

(ముస్నదే అహ్మద్; బైహఖీ)

సంగ్రహణం:

అంటే, విశ్వాసి అయిన ఒక దాసుడు ప్రేమ, కరుణలకు ప్రతిరూపంగా నిలవాలి. అతడు ఇతరులను ప్రేమించాలి. ఇతరులు అతణ్ని ప్రేమించాలి, అభిమానించాలి. ఒకవేళ ఎవరిలోనైనా ఈ సుగుణం లేనట్లయితే అతనిలో ఎలాంటి శుభమూ లేదని అర్థం. అలాంటి మనిషి ఇతరులకు ఏ విధంగానూ ఉపయోగపడలేడు. ఇతరులెవరూ అతని వల్ల ఎలాంటి ప్రయోజనాన్నీ పొందలేరు.

ఈ హదీసు అందరికీ దూరంగా ఉంటూ ఏకాంతంగా గడపడమే అసలు సిసలైన ధార్మికత అని భావించే వారికి చక్కని గుణపాఠం. ఇలా ఎవరితో సంబంధం లేకుండా ఉండడమే 'ధర్మం' అని భావించడం వల్ల వారు ఎవరినీ ప్రేమించలేరు, అభిమానించలేరు. ఈ కారణంగా ఇతరులకూ వారి పట్ల ప్రేమాభిమానాలు ఉండవు.

అయితే ప్రేమించడం, ప్రేమించబడడం ఇవ్వనీ కేవలం దైవం కోసం, దైవాదేశాల ప్రకారమే కావాలి. ప్రేమ పేరున దైవాదేశాలను ఉల్లంఘించడం ఇది ధార్మికం అనిపించుకోదు.

ప్రేమించినా దైవం కోసమే, ద్వేషించినా దైవం కోసమే

హజ్రత్ అబూజర్ గిఫారీ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ విధంగా ఉపదేశించారు: మానవుల ఆచరణల్లోకెల్ల దైవానికి ప్రీతిపాత్రమైనవి "దైవం కోసమే ప్రేమించడం, దైవం కోసమే ద్వేషించడం."

(అబూదావూద్)

సంగ్రహణం:

ప్రజలను ప్రేమించడం దైవం కొరకే, వారితో వైరం కలిగి ఉండడం కూడా దైవం కోసమే అన్నది ఎంతో ఉన్నతమైన స్థాయి. ఆ స్థాయికి చేరుకోవడం

నిజంగానే ఎంతో అదృష్టం.

దైవం కోసం ఇతరుల్ని ప్రేమించడం దైవారాధనతో సమానం

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా ఉపదేశించారని హజ్రత్ అబూ ఉమామా రజియల్లాహు అన్హు గారు ఉల్లేఖించారు:

"ఏ దాసుడైనా ఇతరులను కేవలం దేవునికోసమే ప్రేమిస్తే, అతను తన ప్రభువు ఔన్నత్యాన్ని, ఘనతను గుర్తించినట్లే".

(ముస్నదే అహ్మద్)

సంగ్రహణం:

అంటే ఒక దాసుడు మరొక దాసుణ్ని కేవలం దైవం కోసం పేమించడమంటే అల్లాహ్ ఔన్నత్యపు హక్కును నెరవేర్చడమన్నమాట. ఈ విధంగా ఈ ఆచరణ దైవారాధనతో సమానంగా పరిగణించబడుతుంది.

దైవం కోసమే పరస్పరం ప్రేమించుకునేవారు దైవానికి ప్రీతి పాత్రులవుతారు

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ విధంగా ఉపదేశిస్తుండగా నేను విన్నాను అని వారి అనుచరుల్లైన హజ్రత్ మూజ్ ఇబ్నె జబల్ రజియల్లాహు అన్హు గారు తెలిపారు:

అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు: నా కోసమే పరస్పరం ప్రేమించుకునే వారు, నాతో కలిగివున్న సంబంధం కారణంగా ఒకచోట సమావేశమ య్యేవారు, నా కోసమే పరస్పరం కలుసుకునేవారు, నా కోసమే పరస్పరం ఖర్చుపెట్టుకునే విశ్వాసులను ప్రేమించడం నా విధి.

(ముఅత్తా ఇమామ్ మాలిక్)

సంగ్రహణం:

దైవదాసులైన మానవులు తమ ప్రేమను, తమ అభిష్టాన్ని, తమ అంతర్‌బాహ్యాలను కేవలం దైవ ప్రసన్నత కోసమే ప్రత్యేకించుకున్నప్పుడు, వారి స్థితి ఎలా ఉంటుందంటే, వారు ఎవరిని ప్రేమించినా అల్లాహ్ కోసమే ప్రేమిస్తారు. ఎవరిని కలుసుకున్నా దైవం కోసమే. ఎవరి వద్ద కూర్చున్నా దైవం కోసమే. ఒకరి కోసం ఒకరు ఏది ఖర్చు చేసినా దైవ ప్రసన్నత కోసమే అయి ఉంటుంది. ఇలాంటి దాసులు అల్లాహ్ ప్రేమకు, ఆయన ప్రత్యేక కారుణ్య భాగ్యానికి నిజంగా అర్హులౌతారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ప్రవచనాన్ని హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు గారు ఇలా ఉల్లేఖించారు:

"ఒక వ్యక్తి పొరుగూరిలో ఉన్న ఒక సోదరుణ్ని కలుసుకోవడానికి అక్కడికెళ్ళాడు. అప్పుడు అల్లాహ్ అతను వెళ్ళే దారిలో ఒక దూతను కూర్చోబెట్టారు. (ఆ వ్యక్తి దారిన వెళుతూ దూతను సమీపించగానే) ఆ దూత ఎక్కడికి వెళుతున్నావ్ అని అతడ్ని ప్రశ్నించాడు.

అప్పుడావ్యక్తి "ఆ ఊరిలో ఉన్న ఒక సోదరుణ్ని కలుసుకోవడానికి వెళుతున్నాను" అని చెబుతాడు. "అతనికి నువ్వేమైనా మేలు చేసి ఉన్నావా? అతనికి ఏదైనా సాయం చేసి ఉంటే దాని లాక్కును పొందడానికి గాని వెళుతున్నావా?" అని ప్రశ్నించాడా దూత.

"లేదు, కేవలం అల్లాహ్ కోసమే ఆ సోదరుణ్ని ప్రేమిస్తున్నాను. ఆ కారణంగానే వెళుతున్నాను తప్ప మరేమీ లేదు" అన్నాడా వ్యక్తి. అప్పుడు దైవ దూత ఇలా అన్నాడు: "ఏ విధంగా అల్లాహ్ కోసం నువ్వు ఆ దైవదాసుణ్ని ప్రేమిస్తున్నావో, అలాగే అల్లాహ్ కూడా నిన్ను ప్రేమిస్తున్నాడు. ఈ విషయం చెప్పడానికే అల్లాహ్ నన్ను నీ వద్దకు పంపాడు".

(ముస్లిం)

సంగ్రహణం:

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి

వసల్లమ్ వారు ఈ హదీసులో ప్రవచించిన సంఘటన మనకంటే ముందు వచ్చిన ఓ ఉమ్మత్ కు చెందిన ఒక వ్యక్తిది కావచ్చు. ఒక్కోసారి దైవ ప్రవక్తలు కాని సాధారణ మానవుల వద్దకు కూడా దైవాజ్ఞ ప్రకారం దైవదూతలు రావచ్చని దీనివల్ల మనకు అర్థమవుతుంది. హజ్రత్ జిబ్రయీల్ అలైహిస్సలాం దైవాజ్ఞతో హజ్రత్ మరియమ్ రజియల్లాహు అన్హా గారి వద్దకు వచ్చిన విషయం దివ్య ఖుర్ఆన్‌లో కూడా ఉంది. నిజానికి ఆమె ప్రవక్త కారు.

ఈ సంఘటనను బోధించడంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, ఒక దైవదాసుణ్ణి కేవలం దైవం కోసమే ప్రేమించడం, దైవ సంబంధ కారణంగా అతడ్ని కలుసుకోవడానికి వెళ్ళడం అన్నది దైవ ప్రీతికి పాత్రునిగా చేసే ఆచరణ అన్న యదార్థాన్ని విశదపరచడం అన్నమాట. ఒక్కోసారి తన ప్రత్యేక దూత ద్వారా అతనికి తన ప్రేమ సందేశాన్ని కూడా పంపుతాడు.

అల్లాహ్ కోసమే ఇతరులను ప్రేమించేవారికి ప్రళయదినాన ప్రత్యేక గౌరవం

హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు గారి కథనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా తెలియజేశారు: "అల్లాహ్ దాసుల్లో కొందరు అదృష్టవంతులున్నారు. వారు ప్రవక్తలు, అమరులు కానప్పటికీ, ప్రళయదినాన వారి ప్రత్యేస్థాయి, దైవ సామీప్యం కారణంగా అనేకమంది ప్రవక్తలు, షహీదులు (అమరులు) వారిపై అసూయచెందుతారు.

"దైవ ప్రవక్తా ! ఆ దాసులెవరో మాకు తెలియజేయండి" అని అనుచరులు అభ్యర్థించగా ఇలా సెలవిచ్చారు: "వారు బంధువులు కానప్పటికీ, వారి మధ్య ఆర్థిక లావాదేవీలు లేనప్పటికీ, కేవలం అల్లాహ్ కోసం (అల్లాహ్ ప్రసన్నత కోసం) పరస్పరం ప్రేమించుకునేవారు. అల్లాహ్ సాక్షి ! వారి ముఖాలు ప్రళయదినాన మెరుస్తూ ఉంటాయి. అంతేకాదు పూర్తిగా కాంతిమయమై ఉంటాయి. వారు తళుకులీనే ఆసనాలపై కూర్చొని ఉంటారు. సాధారణ మానవులంతా భయకంపితులై ఉన్న సమయంలో వారు నిర్భయంగా, ప్రశాంతంగా ఉంటారు. సాధారణ ప్రజలు భాధలో, దు:ఖములో మునిగి ఉన్నప్పుడు, వారు ఎలాంటి దు:ఖము లేకుండా ఉంటారు". ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు దివ్య ఖుర్ఆన్ లోని ఈ వచనాన్ని పఠించారు: "అలా ఇన్న ఔలియా–ల్లాహి లా ఖౌఫున్ అలైహిమ్ వలాహుమ్ యహ్‌జనూన్". (అల్లాహ్ మిత్రులు, ఆయనతో ప్రత్యేక సంబంధము కలిగినవారు ఎలాంటి భయానికి, దు:ఖానికి గురికారని తెలుసుకోవాలి.

"అర్ష్" (దైవసింహాసనం) ఛాయలో...

హజ్రత్ అబూ హుర్రైరహ్ రజియల్లాహు అన్హు గారి కథనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా తెలియజేశారు: "ప్రళయం రోజున అల్లాహ్ ఇలా ప్రకటిస్తాడు: నా ఔన్నత్యం, ఘనతల కారణంగా పరస్పరము ప్రేమించుకునే, అభిమానించుకునే నా దాసులెక్కడున్నారు? కేవలం నా సింహాసనం ఛాయ తప్ప మరే ఛాయ లేని ఈ రోజున నా ఆ దాసులకు నా సింహాసనపు ఛాయలో చోటుకల్పిస్తాను"

(ముస్లిం)

యస్‌రబ్ ఇక "మదీనా"గా

యస్‌రబ్ అంటే రాళ్ళతో నిండిన బంజరు భూమి అని అర్థం. మదీనాలోని వాతావరణం వల్ల వలస వచ్చిన వారి ఆరోగ్యం క్షీణించిపోయింది. అనారోగ్యం వల్ల వారు కూర్చుని నమాజ్ చదవసాగారు. ఇదంతా గమనించిన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు, అల్లాహ్‌ను అక్కడి వాతావరణాన్ని మరియు పరిస్థితులని మార్చి అక్కడ నివాసముండడానికి అనుకూలంగా చేయమని ప్రార్థించారు. ఆ ప్రార్థనను మన్నించి అల్లాహ్ 'యన్‌రబ్' యొక్క భూమిని సారవంతమైనదిగా, అక్కడి పరిస్థితులని అనుకూలంగా మార్చారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు యస్‌రబ్ పేరును మార్చాలని ప్రతిపాదించారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి అనుచరులు మరొక పేరును ప్రతిపాదించక, ఆ ఊరికి "మదీనతుర్రసూల్" అనగా ప్రవక్త గారి పట్టణము అని పిలవసాగారు. కొద్దికాలానికి అది 'మదీనా' అని ప్రజలనోట స్థిరపడింది. అల్లాహ్ తఆలా తన ప్రియ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి నగరానికి 'తయ్యిబా' అనే పేరు పెట్టారని కూడా తెలుస్తుంది.

యూదు జ్ఞానులు:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వద్దకు అప్పుడప్పుడు యూధులు, వారి మత పెద్దలు కూడా వచ్చేవారు. యూదులు వాస్తవంగా హజ్రత్ యాకూబ్ అలైహిస్సలామ్ సంతతికి చెందినవారు. వారిని బనీ ఇస్రాయీల్ అని కూడా అంటారు. అంటే ఇస్రాయీల్ సంతతివారు. వారి వద్దకు ఎంతో మంది దైవ ప్రవక్తలు వచ్చారు, వారిపై అల్లాహ్ ఎన్నో సహీఫాలను, గ్రంధాలను అవతరింపజేశాడు. వాటిని చదివి ఎంతో జ్ఞానాన్ని, జరుగబోయే ఎన్నో విషయాలని తెలుసుకున్నా వారు ఆచరణ విషయంలో మాత్రం ఎంతో వెనుకబడ్డారు. జ్ఞానం సంపూర్ణం, ఆచరణ సూన్యం ఇదే యూదులకు సరైన నిర్వచనం. దేవుని అభిష్టాన్ని విడిచి తమ అభిష్టానికి ప్రాధాన్యతనివ్వడం, తాము కోరినదానికొరకు దేవుని ఆదేశాలను సైతం ఉల్లంఘించడం, దేవుని పట్ల, వారి ప్రవక్తల పట్ల అవిధేయత చూపడం, అలా దేవుని ఆగ్రహానికి గురై శిక్షించబడటం, మళ్ళీ ప్రవక్తల ప్రార్థనల వల్ల క్షమాభిక్ష పొందడం ఇదే వారి దినచర్య. వారి ఈ పోకడ గరించి బైబిల్ మరియు ఖుర్‌ఆన్‌లో కొన్ని వందల చోట్ల ప్రస్తావన లభిస్తుంది. వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు మదీనా చేరుకోగా వారు నిజంగా దైవ ప్రవక్తా? కాదా? అని పరిశీలించడానికి వారి వద్దకు రావడం ఆరంభించారు. వారికి పూర్వ గ్రంధాల పరిజ్ఞానము ఉంది కాబట్టి వారు అంతిమ దైవ ప్రవక్త యొక్క చిహ్నాలు, వారి రూపురేఖలు,

వారి స్వభావము అన్ని వారికి తెలుసు. యూదులు అంతిమ దైవ ప్రవక్త హాజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని తమ కన్న పిల్లలను గుర్తుపట్టినంత సులభంగా గుర్తుపట్టగలరు (ఖుర్‌ఆన్ 2:146). వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని చూసిన వెంటనే వారే పూర్వ ప్రవక్తలు, దైవ గ్రంధాలు ప్రవచించిన అంతిమ దైవ ప్రవక్త అనే నిర్ధారణకు వచ్చేవారు. కాని వారిలోని కొంత మంది సౌభాగ్యవంతులు మాత్రమే ఇస్లాం ధర్మాన్ని స్వీకరించేవారు. మిగిలిన వారు తమ అధికారాన్ని, తమ హోదాని, తమ పలుకుబడిని, తమ ప్రతిష్ఠని రక్షించుకోవడం కోసం వారిని తిరస్కరించేవారు.

ఈ ముఖారవిందం నిజమైనదే

హుయే బిన్ అఖ్‌తబ్ గారి తమ్ముడు యాసిర్ బిన్ అఖ్‌తబ్. ఇతడు తన మతానికి చెందిన ఒక పెద్ద జ్ఞాని. అందరికంటే ముందు ఇతడే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి దగ్గరకు వచ్చాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మాటలు విని ప్రభావితుడై వారి మతస్థులకు నచ్చ చెప్పసాగాడు. కాని వాళ్ళు ఆయన మాటలు వినలేదు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి దగ్గరకు ఒక యూదు జ్ఞాని వచ్చాడు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు సూరహ్ యూసుఫ్ చదువుతున్నారు. ఖురాన్ విన్న అతడు ప్రభావితుడై తన వారి దగ్గరకు వెళ్ళి వారికి నచ్చ చెప్పాడు. వారిలోని చాలా మందితో పాటు వచ్చి ఇస్లాం స్వీకరించాడు.

అబ్దుల్లాహ్ బిన్ సలామ్ (రజియల్లాహు అన్హు) ఇస్లాం స్వీకరించే ముందు ఆయనను హుసేన్ అని పిలిచేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఎప్పుడు వస్తారని ఎదురు చూసేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు వచ్చిన తరువాత వచ్చి చూడగానే "ఈ ముఖారవిందం నిజమైనదే" అని మనఃస్సాక్షిగా అన్నారు. ఆయన ఇస్లాం స్వీకరించి ఇంటికి వెళ్ళారు. ఇంట్లో వాళ్ళకు కూడా ఇస్లాం గురించి వివరించి, వారిని కూడా ఇస్లాం లోనికి ఆహ్వానించాడు.

హాజ్రత్ సల్మాన్ ఫార్సీ (రజియల్లాహు అన్న్హు) క్రీస్తు మతస్థుడు. ఈయనకు అల్లాహ్ చాలా పెద్ద జీవితం ప్రసాదించాడు. కొంతమంది ఈయన క్రీస్తు కాలం నుంచి ఉన్నారని చెబుతారు. ఈయన కూడా అన్ని సంవత్సరాల నుండి ఆఖరి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గురించి వేచియున్నారు. ఆయన వస్తారనే మదీనాలో ఉండసాగారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మదీనా వచ్చిన తరువాత ఆయన దగ్గరకు వెళ్ళి, ఆయన ముందు కూర్చుని ఆయనను గమనించారు. తరువాత ఆయన వెనక్కి వెళ్ళి కూర్చున్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఉద్దేశ్యం అర్థం చేసుకుని తాము కప్పుకున్న బట్టను పక్కకు జరిపారు.
అప్పుడు హాజ్రత్ సల్మాన్ ఫార్సి (రజియల్లాహు అన్హు), ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వీపు మీద ఉన్న మొహరే నుబువ్వత్‌ను గౌరవార్థం ముద్దు పెట్టుకున్నారు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి తన జీవిత విశేషాలను వివరించి, ఇస్లాం స్వీకరించారు.

ఈర్ష్య

అబ్దుల్లాహ్ ఇబ్నే సలామ్ మరియు మైమూన్ బిన్‌యామీన్ (రజియల్లాహు అన్‌హుమా) యూదు మతానికి చెందిన పెద్ద జ్ఞానులు. వీరు ఇస్లాం స్వీకరించిన తరువాత ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారితో, "ఓ ప్రవక్త! మీరు మా వారి దగ్గరకు వెళ్ళి మా గురించి అడగండి. మేము ఇస్లాం స్వీకరించిన విషయాన్ని వారికి చెప్పకండి"

అని అన్నారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు యూదులందరినీ ఒక చోటకు రప్పించి, వీరిరువురి గురించి అడిగారు. అప్పుడు వారందరూ ఒక్క మాటగా, వారిరువురూ పెద్ద జ్ఞానులని, మంచి వారని మరియు వారి పెద్దలు కూడా మంచి వారని జవాబిచ్చారు. ఇది విన్న వారిరువురూ బయటకు వచ్చి, "మేము, ఈయన అల్లాహ్ పంపిన ప్రవక్త అని సాక్షము చెబుతాము" అని అన్నారు. అప్పుడు యూదులందరూ, "వీరు మరియు వీరి పెద్దలు అందరూ చెడ్డవారు" అని ఈర్షతో సహించలేక అన్నారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఒకసారి యూదులను ఉద్దేశించి, "మీకు మీలో ఎవరి మీద నమ్మకం వుంది? ఎవరి మీదనైతే నమ్మకము వుందో వారు కనక నేను ప్రవక్తనని ఒప్పుకుంటే మీరు కూడా ఒప్పుకుని అల్లాహ్ చెప్పినట్లు జీవితం గడుపుతారా?" అని అడిగారు. అప్పుడు వారందరూ మైమూన్ బిన్‌యామీన్ పేరు చెప్పారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మైమూన్ బిన్‌యామీన్ ను పిలిపించారు. ఆయన వచ్చి వీరే ఆఖరి ప్రవక్త అని ఒప్పుకున్నారు. అది విన్న యూదులు ఆయనను తప్పు బట్టి అతని మాటలను పట్టించుకోలేదు.

ఆఖరకు చెప్పేదేమిటంటే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మదీనా వచ్చిన తరువాత యూదులందరూ వచ్చి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారితో కలిసి మాట్లాడి, అల్లాహ్ పంపిన దైవ గ్రంధాలలో వివరింపబడిన గుర్తులను, పోలికలను గమనించి కొందరు అదృష్టవంతులు ఇస్లామ్ స్వీకరించేవారు. మరికొందరు దురదృష్టవంతులు, ఇస్లాం సరైన మతం అని తెలిసినా ఇస్లాంను స్వీకరించేవారు కారు. (మయ్ యుజ్‌లిలిల్లాహు ఫలా హాదియ లహూ)

మస్జిద్ ఎ ఖుబా

హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ (రజియల్లాహు అన్‌హూ) గారి ఇంటికి దగ్గరగా ఒక ఖాళీ స్థలము ఉండేది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈ స్థలంలో ఒక మసీదు నిర్మించాలని అనుకున్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఆదేశాల మేరకు హజ్రత్ అబూ బకర్ రజియల్లాహు అన్‌హూ గారు ఆ స్థలాన్ని వెలకట్టి, తన డబ్బుతో కొని, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికిచ్చారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, వారి అనుచరులు కలసి మసీదును మట్టి గోడలతో, ఖర్జూరం యొక్క మండలతో (ఆకులతో) మరియు చెక్క స్థంభాలతో 12 రోజుల్లో కట్టారు. దీని ప్రక్కనే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తమ భార్యల కొరకు వేరువేరుగా గదులు కట్టించారు. వీటి నిర్మాణం పూర్తి అయిన తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ (రజియల్లాహు అన్‌హూ) గారి ఇంటి నుండి ఇక్కడికి తమ ఇంటిని మార్చారు. తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నే అబూ బకర్ (రజియల్లాహు అన్‌హుమా) ను పంపించి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తమ భార్యా పిల్లలను మదీనాకు పిలిపించారు.

హిజ్రత్ గారి ఆస్థానం

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఆ మసీదునే తమ ఆస్థానముగా మరియు ఒక ఖర్జూరపు ఆకులతో చేయబడిన చాపనే సింహాసనముగా, ఇస్లాం పాలనకు పునాదిగా వేయసాగారు. ఇక్కడ నుండే వివిధ చక్రవర్తులకు ఇస్లాం ఆహ్వాన లేఖలు పంపించారు. ఈ న్యాయస్థానము లోనే తగువులకు ఇస్లాం న్యాయ

పరమైన తీర్పులు చెప్పేవారు. ఇక్కడ నుండే అందరికీ జ్ఞానాన్ని పంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇక్కడే అల్లాహ్ ను స్మరిస్తూ ప్రార్థనలు చేసేవారు.

ఇక్కడే ఇస్లాం యొక్క రక్షణ కవచాలకు (సైనికులకు) శిక్షణ ఇచ్చేవారు. ఈ మసీదు ఆవరణలోని ఒక అరుగు అనాధలకు మరియు ఈ లోకంలో అన్నీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారే అయిన వారికి ఇల్లయింది.

ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మసీదు అల్లాహ్ యొక్క ప్రార్థనలు చేసే మందిరమే కాక ఇస్లామీయ రాజ్యాంగ కేంద్ర కార్యాలయంగా కూడా పనిచేయ సాగింది.

సంవత్సరపు చందా మా బ్యాంక్ అకౌంట్ లో డిపాజిట్ చేసేవారు క్రింద ఇవ్వబడిన IFSC Code ను తప్పక ఎంటర్ చేయగలరు. లేనిచో డిపాజిట్ చేసేవారి వివరాలు మాకు తెలియవు. అలాగే డిపాజిట్ చేసిన తరువాత మాకు ఫోన్ చేసి తెలుపగలరు.

IFSC Code: ANDB0000352

గౌరవనీయులైన పాఠకులారా !

మీ వద్దకు క్రమం తప్పకుండా పైగామ్ ఎ హిదాయత్ మాసపత్రిక పంపబడుతోంది. 80 శాతం మంది బకాయిలు చెల్లించ వలసియున్నది. కాబట్టి వాటిని చెల్లించవలసిందిగా మనవి చేసుకుం టున్నాము. మీ మెంబర్‌షిప్ వివరాలు కవర్ పై అతికించిన మీ అడ్రస్ పై లైన్‌లో ఉంటాయి. మొదటి లైన్‌లో మీరు ఎప్పటి వరకు డబ్బులు చెల్లించారు, ఆ తరువాత మీ మెంబర్‌షిప్ నెంబర్, ఆ తరువాత మీ పూర్తి అడ్రస్ ఉంటుంది. దయచేసి మీరు గనక బకాయీ చెల్లించాల్సి ఉంటే వెంటనే మా అడ్రస్‌కు మనిఆడర్ లేదా మా బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేయగలరు. అలాగే ఎం.వో ద్వారా చందా పంపే పాఠకులు తమ ఇంటి నెంబరు, పోస్టాఫీసు పిన్‌కోడ్ నెంబరు తదితర పూర్తి వివరాలు తమ చిరునామాలో తెలియపరచ వలెను. అలాగే మాకు చందా అందిన వెంటనే మీరిచ్చిన చిరునామాకు పత్రికను తప్పక పంపిస్తాము. అనుకోని కారణాల వల్ల మీకు పత్రిక అందనట్లయితే మాకు తప్పక తెలియజేయగలరు.

– పైగామ్ ఎ హిదాయత్ టీమ్

అన్ని రకాల విపత్తుల నుండి రక్షణ కొరకు

కుల్ హువల్లాహు అహద్
కుల్ అఊజు బిరబ్బిల్ ఫలఖ్
కుల్ అఊజు బిరబ్బిన్ నాస్
ఉదయం, సాయంత్రం చదవడం ద్వారా అన్ని రకాల విపత్తుల నుండి రక్షణ లభిస్తోంది.

(తిర్మిజీ: 3575; అబూదావూద్: 5082; నసాయీ: 5428; తొహ్‌ఫతుల్ అహ్‌వజీ: 10/21)

నియమ నిబంధనలు

ఈ క్రింది ప్రదేశాలలో మల/మూత్ర విసర్జన చేయరాదు:

1. మస్జిద్:

దైవారాధన కొరకు నిర్మించబడిన మస్జిద్‌ను అపవిత్రము చేయడం కాదు కదా దాని ప్రతిష్ఠను భంగపర్చడము కూడా నిషేధమే (హరామ్). ఇస్లాంలో మనిషి ఉమ్ము అపరిశుద్ధము కాకపోయినా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు "మస్జిద్‌లో ఉమ్మడం తప్పు అని, ఎవరైనా ఉమ్మితే దాన్ని శుభ్రము చేయాలని ఆదేశిస్తున్నారంటే మరి మసీదును ఎంత శుభ్రంగా ఉంచాలో మనం అర్థం చేసుకోవచ్చు.(బుఖారీ; ముస్లిం) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కాలంలో అజ్ఞానం ఆకాశాల అంచులను తాకేది. ప్రజలకు ఆ రోజుల్లో కనీస ఇంకిత జ్ఞానము కూడా ఉండేది కాదు. ఒక సారి ప్రవక్త గారి వద్దకు పల్లె ప్రాంతము నుండి ఓ వ్యక్తి వచ్చాడు. మసీదులో వారి బోధన వింటున్న అతడు మధ్యలో లేచి మసీదులో ఓ పక్కకు వెళ్ళి మూత్ర విసర్జన చేయసాగాడు. ప్రవక్త గారి అనుచరులు అతడ్ని మధ్యలో ఆపాలనుకున్నారు. కాని ప్రవక్త గారు అతడ్ని మధ్యలో ఆపొద్దని అన్నారు. అతడు మూత్ర విసర్జన చేసిన తరువాత నీళ్ళతో ఆ ప్రదేశాన్ని శూభ్రం చేసి అతడికి ఈ విధంగా హితబోధ చేశారు: "మసీదులో ఇలా మూత్ర విసర్జన చేయడం, చెత్తాచాదారము వేయడం సమంజసం కాదు. మసీదులు ఉన్నవి దేవుడ్ని స్మరించడం కోసం, నమాజు చేయడం కోసం, ఖుర్‌ఆన్ పఠించడం కోసం". (బుఖారీ; ముస్లిం).

2. సమాధుల దగ్గర:

మనిషి బ్రతికున్నవరకే కాదు, చనిపోయిన తరువాత కూడా అతడు అంతే గౌరవపాత్రుడు. అందుకే చనిపోయిన వారికి సంబంధించి ఇస్లాంలో ఎన్నో ఆదేశాలు ఉన్నాయి. ఉదాహరణకు వారిని సగౌరవంగా గుసుల్ చేయించడం, మంచి పరిశుద్ధమైన వస్త్రాలను వారిని చుట్టడం, మట్టి వారిపై పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ వారిని ఖననం చేయడం, వారి కొరకు ప్రార్థనలు చేయడం, జనాజా ఎదురైతే లేచి నిలబడడం, వారి గురించి మంచిగా మాట్లాడడం, వారిలో ఉన్న చెడులక్షణాల ప్రస్థావనకు దూరంగా ఉండడం మొదలైనవి.

ఈ గౌరవం కేవలం వారి దేహాలకు మాత్రమే పరిమితము కాదు. వారిని పూడ్చి పెట్టిన సమాధిని కూడా అగౌరవవర్చడం కూడా వారిని అగౌరవపర్చడంతో సమానం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఓ సందర్భమున ఇలా అన్నారు: "ఓ వ్యక్తి సమాధిపై కూర్చొనడం కన్నా మీ వస్త్రాలను కాల్చి మీ దేహాన్ని సైతం దహించివేసే నిప్పు రవ్వ పై కూర్చోవడం మిన్న".

(ముస్లిం) దీని ద్వారా చనిపోయిన వారి సమాధులకు ఎంత గౌరవమివ్వాలో మనకు అర్థమౌతుంది. అందుకే సమాధుల వద్ద కూడా మల/మూత్ర విసర్జన చేయడం నిషేధం.

3. ప్రజల అవసరాలతో ముడి పడి ఉన్న ప్రదేశాలు, జనసంచారము ఉండే ప్రదేశాలు:

మన వల్ల ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలుగకూడదు అనేది ఇస్లాం బోధించే మౌలిక విషయాలలో ఒకటి. అందుకే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నో చోట్ల దీని తాకీదు చేశారు. మల/మూత్ర విసర్జన విషయంలోనూ ప్రవక్త గారు ఈ విధంగా ఆదేశించారు: "లానత్ కు గురిచేసే రెండు పనులకు దూరంగా ఉండండి. దారిలో విసర్జించడం, జనం సేద తీర్చుకోడానికి వచ్చి కూర్చునే నీడలో విసర్జించడం". (ముస్లిం). దారిలో లేదా నీడలో విసర్జించడం వల్ల ఇతరులకు ఎంత ఇబ్బంది కలుగుతుందో చెప్పనక్కరలేదు. అందుకే అలా ఇబ్బంది కలిగించే వారిపై లానత్ అనగా దైవాగ్రహం కురుస్తుందని అన్నారు. మరో ఉల్లేఖనం ప్రకారం "చెరువు, నీటి గుంటలు మొదలగు జలాశయాల వద్ద" మల/మూత్ర విసర్జన చేసేవారు కూడా దైవాగ్రహానికి గురౌతారని బోధించారు (అబూదావూద్). ఈ హదీసుల ఆధారంగా మనుషుల అవసరాలతో ముడిపడి ఉన్న ప్రదేశాలు అలాగే జనసంచారము ఉండే ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయరాదని ధార్మిక విధ్వాంసులు పేర్కొన్నారు.

4. మనుషులకే కాదు పశుపక్షాదులకు కూడా ఇబ్బంది కలిగించకూడదు అని ఇస్లాం బోధిస్తుంది. అందుకే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఎలాగైతే మల/మూత్ర విసర్జన ద్వారా మనుషులకు ఇబ్బంది కలిగించకూడదని బోధించారో అలాగే ఇతర జీవరాసులకు కూడా ఇబ్బంది కలుగకుండా ఉండాలని పలు ఆదేశాలను జారీ చేశారు. అందులో భాగంగా ఇతర జీవాలు భూమిలో ఏర్పర్చుకునే రంధ్రాలు, పుట్టలు మొదలైన వాటిలో మూత్ర విసర్జన చేయరాదని బోధించారు. (అబూదావూద్)

5. నిలిచి ఉన్న నీటిలో:

సాధారణంగా చెరువులు, నీటి గుంటలలో నిలిచి ఉన్న నీటితో మనుషులు(అలాగే పశువులు) తమ అవసరాలను తీర్చుకుంటుంటారు. కాబట్టి నిలిచి ఉన్న నీటిలో మూత్ర విసర్జన చేయరాదని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఆదేశించారు. (ముస్లిం)

6. ముస్తహమ్ అనగా బాత్‌రూమ్‌లో:

ముస్తహమ్ అనగా స్నానం చేసే చోట కూడా మూత్రవిసర్జన చేయరాదని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఆదేశించారు (తిర్మిజీ; నసాయీ; అబూదావూద్). మరియు బాత్‌రూమ్‌లో మూత్రవిసర్జన చేయడం వలనే ఎక్కువ శాతం మనిషికి వస్‌వసాలు వస్తుంటాయని కూడా తెలిపారు.

దుఆలు:

కాలకృత్యాలు తీర్చుకునే ముందు ఆ తరువాత చదవాల్సిన కొన్ని దుఆలు ఇవి:

1. విసర్జనశాల లోనికి ప్రవేశించకముందు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ దుఆను చదివేవారు: "అల్లాహుమ్మ ఇనీ అఊజుబిక మినల్ ఖుబుసి వల్ ఖబాయిస్" (బుఖారీ; ముస్లిం). కాబట్టి విసర్జనశాల లోకి వెళ్ళక ముందు ఈ దుఆ చదువడం సన్నత్.

2. ఈ దుఆ యొక్క అర్థము "ఓ అల్లాహ్ ఆడ మరియు మగ జిన్నాత్‌ల నుండి నేను నీ శరణువేడుతున్నాను". ఇటువంటి అపరిశుద్ధమైన

ప్రదేశాలే షైతాన్ మరియు చెడ్డ జిన్నాత్‌ల కర్మాగారాలు. అటువంటి చోట వెళ్ళడం అనివార్యమైనప్పుడు వారి నుండి రక్షించమని అల్లాహ్ ను వేడుకోవడం ఎంతో అవసరం. అందుకే ప్రవక్త గారు స్వయంగా ఈ దుఆను మనకు నేర్పించారు.

3. విసర్జనశాలలోకి ప్రవేశించక ముందు ఈ దుఆను చదవాలి. ఒకవేళ మర్చిపోయి అలాగే లోపలికి వెళ్ళిపోతే విసర్జనశాలలో దీనిని చదవరాదు. ఎందుకంటే అటువంటి ప్రదేశాల్లో దైవ నామము జపించడం నిషేధం. కొందరు ధర్మజ్ఞులు నోటితో చదవకూడదు కాని మనసులో అనుకుంటే తప్పులేదని అభిప్రాయపడ్డారు. అటువంటి ప్రదేశాల్లో తుమ్మినా కూడా "అల్‌హందులిల్లాహ్" అని నోటితో పలకరాదు. మనసులోనే అనుకోవాలి. (అల్ ముగ్‌నీ)

4. విసర్జనశాలలో కాకుండా ఎక్కడైనా బైట తమ కాలకృత్యాలు తీర్చుకుంటునట్టైయితే వస్త్రాలు తీయక ముందు ఈ దుఆను చదువుకోవాలి. (అల్ ముగ్‌నీ)

5. విసర్జనశాల నుండి బైటికి వచ్చిన తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ దుఆను చదివేవారు: ''గుఫ్రానక'' (అబూదాఊద్; తిర్మిజీ; ఇబ్నె మాజహ్). మరో ఉల్లేఖనం ప్రకారం వారు ఈ దుఆ కూడా చదివేవారు: "అల్‌హందులిల్లాహిల్లజీ అజ్‌హబ అన్నిల్ అజా వ ఆఫానీ" (ఇబ్నె మాజహ్). కాబట్టి వీటిలో ఏదైనా చదువుకోవచ్చు. రెండూ చదివితే ఇంకా మంచిది.

6. ''గుఫ్రానక్'' అంటే నీ క్షమాభిక్ష కోరుకుంటున్నాను అని అర్థం. విసర్జనశాలలో గడిపినంత సమయం మనం అల్లాహ్‌ను స్తుతించడానికి, వారికి స్తోత్రాలు, కృతజ్ఞతలు చెల్లించుకోడానికి దూరంగా ఉంటాము కాబట్టి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు అల్లాహ్‌ను క్షమించమని కోరేవారు. అలాగే రెండవ దుఆకు అర్థం: "నాకు ఇబ్బంది కలిగించే దానిని నా నుండి దూరము చేసి నాకు సౌఖ్యాన్ని ప్రసాదించిన నా అల్లాహ్‌కు నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను". నిజంగా మలవిసర్జన అనేది దేవుని గొప్ప అనుగ్రహం. అది సరిగ్గా జరగనివారికే అందులోని భాధ ఏమిటో తెలుస్తుంది. అందుకే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కాలకృత్యాలు తీర్చుకున్న ప్రతీసారి దేవుని ఈ గొప్ప అనుగ్రహానికి కృతజ్ఞతలు చెల్లించుకునేవారు.







మా ప్రచురణలన్నిటినీ ఇప్పుడు మా వెబ్ సైట్ నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోగలరు.

paighamehidayath.tk

అంతిమ దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ప్రళయ దినానికి ముందు సంభవిచనున్న ఎన్నో విషయాలను గురించి విశ్వాసులను హెచ్చరిస్తూ ఆనాడు చేసిన ప్రవచనాలలో అతి ముఖ్యమైనది "లా తకూముస్సాఅతు హత్తా యుబ్అస దజ్జాలూన కజ్జాబూన కరీబుమ్ మిన్ సలాసీన. కుల్లుహుమ్ యజ్అము అన్నహూ రసూలుల్లాహ్". (దాదాపు 30 మంది దజ్జాల్ (మహా మోసగాళ్ళు) కజ్జాబ్ (మహా బొంకర్లు, అబధమాడువారు) లు రానంతవరకు ప్రళయము సంభవించదు. వారిలో ప్రతిఒక్కడూ తాను దైవ ప్రవక్తనని ప్రకటిస్తాడు). (బుఖారీ: 3609; ముస్లిం: 157). మరో సందర్భమున దీన్ని మరింత వివరిస్తూ ఇలా అన్నారు: "ఫీ ఉమ్మతీ దజ్జాలూన కజ్జాబూన. సబ్అతువ్ వ ఇష్రూన మిన్హుమ్ అర్బఅతు నిస్వతిన్. వ ఇన్నీ ఖాతమున్ నబియ్యీన్ లా నబియ్య బాదీ". (నా ఉమ్మత్ లో 27 మంది పెద్ద పెద్ద దజ్జాల్ మరియు కజ్జాబ్లు వస్తారు. వారిలో నలుగురు ఆడవాళ్ళు. వీరంతా తాము ప్రవక్తలమని అంటారు. గుర్తుంచుకోండి ! నేనే అంతిమ దైవ ప్రవక్తను నా తరువాత ఏ ప్రవక్తా లేడు). (ముస్నదే అహ్మద్: 23406). మరో సందర్భమున ఆ అందరిలో చివరివాడు ఒక కన్నుగల అసలైన దజ్జాల్ అని కూడా పేర్కొనట్లు తెలుస్తుంది. (ముస్నదే అహ్మద్: 20190).

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తెలిపిన ఈ విషయం ముమ్మాటికీ నిజమని మనం విని విశ్వసించాము, కళ్ళతోనూ అది నిజమౌతూ చూస్తున్నాము. స్వయంగా ప్రవక్త గారి కాలంలోనే యమామా అనే ప్రంతానికి చెందిన "ముసైలమా" అనే ఓ దజ్జాల్, తాను కూడా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిలానే దేవునిచే నియమింపబడిన ఓ ప్రవక్త అని ప్రకటించుకున్నాడు. అతని పై దైవాదేశాలు అవతరిస్తాయని, అతడ్ని విశ్వసించే వారి పై నమాజు ఆదేశము ఎత్తివేయబడిందని, వారిక నమాజు ఆచరించనక్కరలేదని, వారి కొరకు వ్యభిచారము చట్టబద్ధము చేయబడినదని, వారి కొరకు అది పాపము కాదని ప్రచారము చేయసాగాడు. చివరికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి పేరున ఓ ఉత్తరము వ్రాసి ఇద్దరు దూతల ద్వారా (మధ్యవర్తుల ద్వారా) పంపించాడు. అందులో ఇలా వ్రాసాడు: "దైవ ప్రవక్త ముసైలమా తరపున దైవ ప్రవక్త ముహమ్మద్ వారికి సలామ్, కార్య నిర్వహణలో మీకు తోడుగా నన్ను చేర్చడం జరిగింది. ఇక సగం బాధ్యత ఖురైష్ది సగం నాది. ఖురైష్ వారు హద్దులు మీరరని భావిస్తున్నాను." ఇది చదివిన తరువాత ప్రవక్త గారు ఆ లేఖతో వచ్చిన మధ్యవర్తులను ఉద్దేశిస్తూ "మీరు వీడి మాటలను విశ్వసిస్తారా?"

అని ప్రశ్నించారు. దానికి వారు అవునని సమాధానమియ్యగా "మధ్యవర్తులను చంపడం నిషేధమని వదిలేస్తున్నాను, లేదంటే మీ తలలు తీసుండేవాడ్ని అని అన్నారు. ఆ తరువాత ముసైలమా పేరున ఓ లేఖ వ్రాసి అతడికి హితబోధ చేశారు. ఇది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మరణించడానికి కొన్ని నెలల ముందు జరిగింది. వారు మరణించిన తరువాత అతడి ఆగడాలు మరింత పెరిగిపోయాయి. చివరికి హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు గారి పరిపాలనా కాలములో అతడికి యమామాలో మరణ శిక్ష విధించారు. ముసైలమా లానే యమన్ కు చెందిన "అస్వద్ అనసీ" కూడా ప్రవక్త గారి హయాములోనే ప్రజల్ని వించిచడం ఆరంభించాడు. ప్రవక్తగారు బ్రతికుండగానే సహాబా రజియల్లాహు అన్హుమ్ ఆ వంచకుడ్ని హతమార్చారు. అలాగే సజాహ్ అనే స్త్రీ కి కూడా ఆ రోజుల్లో ఇలాగే గుబులు పుట్టింది. ఒక్క అబద్ధముతో జీవితమే మారిపోతుందని భావించి నేను కూడా ఓ ప్రవక్తనే అని బరిలోకి దిగింది. వెనుక బలగం లేకపోయేసరికి అప్పట్లో మంచి ఊపు మీద ఉన్న ముసైలమాను ఆశ్రయించి తన సొగసుతో అతడ్ని అలరించి అతడ్ని పెళ్ళాడి తన ఆశయాన్ని తీర్చుకోవాలని చూసింది. చివరికి ముసైలమాకు పట్టిన దుస్థితిని చూసి ఈ అబద్ధపు పరిణామము ఇలా ఉంటుందా? అని జ్ఞానోదయం కలిగి తాను చెప్పిందంతా అబద్ధమని ఒప్పుకొని మళ్ళీ ఇస్లాం స్వీకరించింది. ఆ తరువాత తులైహా ఇబ్నె ఖువైలిద్ అల్ అసదీ అనే వ్యక్తి కూడా ప్రవక్తనని ఘోషించాడు. కొద్ది కోలములోనే తన తప్పును గ్రహించి మళ్ళీ పూర్ణ హృదయముతో ఇస్లాం సీకరించాడు. ఆ పై మంచి ముస్లింగా జీవితాన్ని కొనసాగించాడు. ఆ తరువాత "ముఖ్తార్ ఇబ్నె అబీ ఉబైద్ అస్సకఫీ" కూడా వీరి కోవలోకి చేరాడు. ఆరంభములో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సన్నిహితులకు అండగా నిలవాలని, హజ్రత్ హుసైన్ రజియల్లాహు అన్హు గారి చావుకు ప్రతీకారము తీర్చుకోవాలని వారికి న్యాయము చేకూర్చాలని, దీని కొరకు ఉద్యమించాలని ప్రజల్ని తన వైపు ఆకర్షించడం ఆరంభించాడు. ఆతడి మాటలకు ఆకర్షితులై ప్రజలు అతడికి తమ సహాయసహకారాలు అందిచగా "ఇబ్నె జుబేర్" హయాములో "కూఫా" పై దండయాత్ర చేశాడు. ఆ తరువాత తన అసలు రూపం చూపించాడు. ప్రవక్తనని, నా వద్దకు హజ్రత్ జిబ్రయీల్ దైవాదేశాలతో వస్తారని ప్రజల్ని మోసగించాలనుకున్నాడు. అలాగే "అబ్దుల్ మలిక్ ఇబ్నె మర్వాన్" హయాములో "హారిస్" అనే కజ్జాబ్ కూడా వచ్చాడు. ధార్మిక విద్వాంసుల ఫత్వా ప్రకారం ఆనాటి పరిపాలకుడైన అబ్దుల్ మలిక్ ఇబ్నె మర్వాన్ అతడికి మరణ దండన విధించాడు. ఇలాగే పలువురు బనీ అబ్బాస్ పరిపాలకుల హయాములోనూ వచ్చారు. ఇంకా వస్తూనే ఉన్నారు. బ్రిటీషుల హయాములో మన దేశంలోనూ మిర్జా గులామ్ అహ్మద్ అనే ఓ దజ్జాల్ వచ్చాడు. 1839లో పంజాబ్ లోని "కాదియాన్" అనే గ్రామములో జన్మించిన ఈ మూర్ఖుడు డబ్బుకు ఆశపడి తాను దేవుడని, దేవుని ప్రవక్త అని, కృష్ణుడని, ఏసు అని ఎన్నో వ్యాఖ్యానాలు చేశాడు. ఆ మూర్ఖుడి చరిత్ర తెలిసిన వాడి ఇంటి వాళ్ళే వాడ్ని గెంటేసారు. కాని అలాంటి మూర్ఖుడి కోసమే ఎదురు చూస్తున్న బ్రిటీషర్లు వాడ్ని చేరదీసి ఆదరించారు. వాడ్ని ఓ సధానంగా వాడుకుంటూ వాడికి అండగా నిలిచారు. అతడ్ని అన్ని విధాలా సహకరించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలకు

తెగించి పోరాడుతున్న ఆనాటి ముస్లింలు, ముఖ్యంగా తమ రచనల ద్వారా, ప్రసంగాల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపుతున్న ముస్లిం విద్వాంసులు ఆనాడు బ్రిటీషర్లకు కునుకు లేకుండా చేశారు. వారిని చెదరగొట్టాలంటే, వారి దృష్టిని మళ్ళించాలంటే వాళ్ళని ఓ కొత్త సమస్యలో ఇరికించక తప్పదని భావించిన బ్రిటీషర్లు వీడ్ని వాడుకున్నారు. ఎప్పుడైతే బ్రిటీషర్ల సహకారమతో వీడు ప్రజల మధ్యకు వచ్చాడో, అమాయక ముస్లింల విశ్వాసాలను హరించాలనుకున్నాడో ముస్లిం విద్వాంసులు ముస్లింలను బానిసత్వపు సంకెళ్ళ నుండి విడిపించడం కన్నా ఇప్పుడు వారి విశ్వాసాన్ని కాపాడి వారిని శాశ్వత నరకము నుండి కాపాడడమే ప్రధానమని తలచి ఇక బ్రిటీషర్లకు వ్యతిరేకంగా ప్రసంగాలు చేయడం మాని వాడి గురించి, వాడి వ్యాఖ్యానాల వాస్తవికత గురించి ప్రసంగించడం ఆరంభించారు. తమ వ్యాసాలన్నీ వాడ్ని టార్గెటే చేసి వ్రాయడం మొదలుపెట్టారు. బ్రిటీషర్లు ఆ మూర్ఖుడి లిటరేచర్ మరియు మాటలను వెగాతి వెగంగా వబ్లిక్‌లో వ్యాపింపజేయడం వల్ల ముస్లిం విద్వాంసులందరూ ఇక దాన్ని అడ్డుకోవడం, ప్రజల విశ్వాసాలను కాపాడడంలో నే లీనమైపోయారు. 1908లో ఆ మూర్ఖుడు మరణించిన తరువాత వాడి పిల్లలలో కొందరు వాడి స్థానాన్ని తీసుకొని సొమ్ముచేసుకోవాలనుకున్నారు. చివరికి ఆంగ్లేయులు వెళ్ళిపోయిన తరువాత ఇక డబ్బు అందిచేవారు ఎవ్వరూ లేక తమ నోటికి గొళ్ళెం వేసుకున్నారు. కాని ఇవాళ యూదుల సహకారముతో మళ్ళీ అమాయక ప్రజల్ని వంచించాలని చూస్తున్నారు. వారికి అహ్మదియ్యా అనే కొత్త గుర్తింపు కలిగించడం జరిగింది. అమెరికాలో వారికి పెద్ద పెద్ద ఒహదాలు కల్పించడం జరిగింది. దాదాపుగా అక్కడి యూనివర్సిటీలలో ఇస్లామిక్స్ బోధించడానికి వారినే ప్రొఫెసర్స్‌గా నియమించడం జరిగింది. ఇస్లాం పేరున వందలాది సంఖ్యలో వారి వెబ్‌సైట్లు, పుస్తకాలు ప్రజల్లో వ్యాపింపజేయడం జరుగుతోంది. మన దేశంలో ఎన్నో ఊళ్ళలో ఫ్రీగా మసీదులు నిర్మించి, అందులో ఈ ఖాదియానీ ఇమామ్‌లను పెట్టి పల్లె ప్రజలకు డబ్బులు పంచి వారి ఇస్లాంను వారి నుండి కొనేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే ఇవాళ ఒక ముస్లింకు అమెరికా వీజా దొరకడం కష్టతరమైతే "అహ్మదియ్యా ముస్లిం" అని పాస్‌పోర్ట్‌లో నమోదు చేయించుకున్నవారికి క్షణాల్లో వీజా ఇవ్వడం జరుగుతోంది. అల్లాహ్ మనందరినీ ఈ దజ్జాల్‌ల నుండి రక్షించుగాక.

ఇక అసలు విషయానికొసే ఈ మధ్యనే మరో దజ్జాల్ మన దేశంలోనే జన్మించాడు. వాడే "షకీల్ బిన్ హనీఫ్". ఈ వ్యాసమంతా వాడి గురించి ముస్లింలకు తెలియజేసి వాడి ద్వారా వంచించబడకుండా చూడాలనే వ్రాయడం జరుగుతోంది. క్రింద వాడి గురించి అన్ని వివారాలు పొందపొరచడం జరుగుతోంది. శ్రద్ధగా చదవండి, ఇతరులకు కూడా దీని గురించి తెలియజేయండి.

ఎవడు ఈ షకీల్ బిన్ హనీఫ్?

ఇతడు బీహార్, దర్భంగా లో ఉండే వాడు. వృత్తి పరంగా ఇతడో మెకానికల్ ఇంజనీర్. పొట్టగూటి కోసం డిల్లీ వచ్చాడు. డిల్లీలో ఓ ధార్మిక సంస్థలో చేరి ఆ సంస్థ ఆధ్వర్యములో జరిగే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనసాగాడు. వాస్తవంగా ఇతడు వదవి, హొదాను ఆశిమచేవాడు కాబట్టి ఆ సంస్థలో ఎక్కువ కాలం ఉండలేకపోయాడు. కానీ ఆ సంస్థకు చెందిన కొంత మంది ఆమాయకుల్ని తన మాటల

మాయాజాలంలో బంధీమచి వార్ని తమ వైపుకు మల్లింకొనడం ఆరంభించాడు. చివరికి తనదంటూ ఓ సర్కిల్ ఏర్పచుకోవడంలో సఫలమయ్యాడు. ఇక తన సర్కిల్ ని తీసుకొని డిల్లీ లోని కొన్ని వెనుకబడిన ప్రాంతాలలో ఉండే పెద్దగా ధార్మిక జ్ఞానము లేని ఆమాయక ముస్లింలను టార్గెట్ చేసి వారి మధ్య తన విషాన్ని వ్యాపించడం ఆరంభించాడు. ఈ విషయం బైటపడిన తరువాత అతడ్ని కొట్టి ఏకంగా డిల్లీ నుండే తరిమేయడం జరిగింది. కొంత కాలానికి మళ్ళీ ఎలాగో డిల్లీ చేరి అక్కడే లక్ష్మీనగర్ అనే ప్రాంతంలో ఓ ఇంట్లో నుండి తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు.

ఇక అతడి అనుచరుల వల్ల ఔరంగాబాద్ లోనూ పెద్ద గొడవలు జరిగాయి. ఆ గొడవల తరువాత షకీల్ బిన్ హనీఫ్‌తో పోలీసులు చేతులు కలపడం వల్ల ఇవాళ ఎంతో మంది ముస్లింలు కటకటాల వెనుక ఊసలు లెక్కపెడుతున్నారు. ఔరంగాబాద్ బైట పులీస్ అకాడమీకి దగ్గర్లో "పడే గావ్" అనే ప్రాంతంలో వారు తమ సొంత కాలనీని "రహ్మత్ నగర్ పేరుతో" నిర్మించుకున్నారు. అందులో షకీల్ బిన్ హనీఫ్‌ను మహ్‌దీగా స్వీకరించే వారికి మాత్రము స్థానము లభిస్తుంది. ఔరంగాబాద్‌లో ముస్లింలకు మరియు షకీల్ బిన్ హనీఫ్ అనుచరులకు మధ్య ముస్లిమలకు మరియు ఖాదియానీలకు మధ్య ఉన్నంత దూరము ఉంది.

ఆసలు షకీల్ బిన్ హనీఫ్ మరియు అతడి అనుచరుల వాదన ఏమిటి?

షకీల్ బిన్ హనీఫ్ అనుచరులు ముందుగా తమ అసలు రూపాన్ని బైటపెట్టకుండా సాధారణంగా ఇస్లాం బోధించిన విషయాలనే తెలియజేస్తారు. ధర్మాన్ని అనుసరించాలని, ఇహలోకపు వాంఛలకు దూరంగా ఉండాలని పిలుపునిస్తారు. అకస్మాత్తుగా వీరిలో ఇంత పరివర్తన ఎలా వచ్చిందని ఎవరైనా అడిగితే ఖియామత్ (ప్రళయదినం) దెగ్గర పడిందంటూ ప్రళయదినపు సంకేతాలను గురించే చెప్పడం ఆరంభిస్తారు. ఆ సంకేతాలన్నిటినీ నేటి టెక్నాలజీ తో ముడిపెట్టడం ఆరంబిస్తారు. ఉదాహరణకు 'దజ్జాల్ యొక్క స్వారీ గాడిద అంటే నేటి "ట్యాంకరు"; దజ్జాల్ యొక్క నుదుటి పై 'కాఫిర్' అని వ్రాయబడి ఉంటుందంటే దాని అర్థం 'అమెరికా మరియు ఫ్రాన్స్" అని అంటారు. ఈ రెండు దేశాలే దజ్జాల్ అట. ఈ రెండు దేశాల పేర్లను కలిపి రాస్తే 'సాఫిర్' అనే పదం ఏర్పడుతుందట. అలాగే దజ్జాల్ ఒక కన్ను గలవాడంటే దాని అర్థం స్యాటిలైట్ అట. ఇలా ఖియామత్ మరియు దాని సంకేతాల గురించి ఇలావెన్నో పిచ్చి పిచ్చి మాటలు వీరు చెప్పుకొస్తుంటారు.

షకీల్ బిన్ హనీఫ్ అనుచరులు ఎక్కడికి తీసుకెళతారు?

ఎవరైనా సాధారణ వ్యక్తి వీరి మాటల్లో పడి వీరితో సంబంధాలు ఏర్పర్చుకుంటే ముందు వీరి ప్రాంతంలోని షకీల్ బిన్ హనీఫ్ యొక్క ఏజెంట్ ఇంటికి తీసుకెళతారు. వారానికోసారి లేదా వీలున్నప్పుడు అక్కడ నిర్వహించబడే సభలలో అతడ్ని కూర్చోపెడతారు. కొద్ది రోజుల వరకు అతడి మైండ్ సెటప్ చేస్తారు. వెళ్ళిన మదటి రోజే చివరి కాలంలో రానున్న హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ వచ్చేశారు, షకీల్ బిన్ హనీఫే సాక్షాత్తు హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ అని చెప్పరు. పూర్తిగా అతడి నమ్మకాన్ని గెలుచుకున్న తరువాతే అతడ్ని ఔరంగాబాద్ లేదా డిల్లీ కి తీసుకెళతారు. అక్కడ తని తాను మహ్‌దీ లేదా ఈసా అని చెప్పుకునే

